తేదీ : 04-02-2009

# నోటీసు / గమనిక

## రోగులకు, రోగి బంధువులకు, సందర్శకులకు

**(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ చట్టం నెం. 11/2008 ని అనుసరించి)**

ఆసుపత్రిలో విధులను నిర్వహిస్తు వైద్యసేవలందించే వైద్యులపైన, సిబ్బందిపైన దాడి చేసి, దూషించి అగౌరవపరచి, అశాంతి కలుగజేసి, హింసించి, గాయపరచి ప్రాణ హాని కలిగించుట, వైద్యసేవలను అడ్డగించి తీవ్ర అంతరాయం కలిగించుట ఆసుపత్రి పరికరాలు, ఫర్నిచరు ధ్వంసంచేసి ఆస్తులకు తీవ్రనష్టం కలిగించుట మరియు ఆసుపత్రి అనుబంధపు వ్యవహారాలనూ కూడా అడ్డగించి నష్టం కలిగించుట వంటి చేష్టలను తీవ్రమైన హింసాత్మక కార్యకలాపాలుగా రాష్ట్ర ప్రభుత్వం పరిగణించి "కాగ్నిజబుల్ మరియు నాన్ బెయిలబుల్ (బెయిల్ పొందడానికి వీలులేనిది) నేరాలుగా గుర్తించి ప్రత్యేక చట్టంగా (యాక్టు నెం. 11/2008) చేసి ఆంధ్రరాష్ట్ర అసెంబ్లీలో శాసన తీర్మానముగా చేసి యుండెను. ఇట్టి శాసన తీర్మానము ది. 18-12-2007 తేదీ నుండి ఆంధ్రరాష్ట్రము అంతటా అమలులో వున్నది.

కావున ఏ వ్యక్తి అయినా తనకు తానుగా గాని అనేకమంది వ్యక్తులలో సభ్యుడుగా గాని లేదా నాయకుడుగా గాని నేరం చేసిన లేక ప్రయత్నించిన, ప్రేరణ కలిగించిన సెక్షన్ 3 ప్రకారం చేసిన ఏ నేరమైనా "కాగ్నిజబుల్ మరియు నాన్ బెయిలబుల్" నేరములుగా అగును.

ఈ చట్టం క్రింద కోర్టు వారిచే విచారణ అనంతరం నేరస్థునిగా నిర్ధారణ అయితే 3 సంవత్సరములు జైలు శిక్ష మరియు రూ. 50,000/- జరిమానా విధించుటచే శిక్షార్హుడగును.

మరియు జరిగిన, కల్గించిన ఆస్తి నష్టములకు, ఆసుపత్రి పరికరముల నష్టములకు కొనుగోలు ధరకు రెట్టింపు ధరను జరిమానాగా చెల్లించుటకు నేరస్థునిగా బాధ్యుడగును.

సబ్ సెక్షన్ (1) క్రింద జరిమానాల మొత్తమును నేరస్థుడు చెల్లించకపోయినచో అతని నుండి భూశిస్తు బకాయిగా ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ రికవరీ చట్టం-1864 ప్రొవిజనుల క్రింద పై మొత్తములను వసూలు చేయబడును.